## సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి ప్రభాకర్

గద్వాల టౌన్, డిసెంబర్ 2 : భగవద్గీత గ్రంథం కాదని, ప్రతిఒక్కరికీ మార్గదర్శి అని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ప్రభాకర్ అన్నారు. గీతా జయంతిని పురస్కరించుకొని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో విజయం సాధించిన చిన్నారులకు బహుమతులను జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యామందిరంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ భగవద్గీత విశ్వవ్యాప్త జ్ఞానం కలిగిన గొప్ప పుస్తకమన్నారు. అర్థవంతమైన జీవితాన్ని గడిపేందుకు భగవద్గీత దోహదపడుతుందన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలపై అవగాహన కల్పించాల్సిన అవసరమున్నదన్నారు. కార్యక్రమంలో టీటీడీ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వహకులు రామాచారి, శ్రీశైలం, వేణుగోపాలచారి, రజనీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి వంటసామగ్రి వితరణ



ఆలయానికి వంట సామగ్రిని వితరణ చేస్తున్న భక్తులు

మల్దకల్, డిసెంబర్ 2 : ఆదిశిలాక్షేత్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అర్చకులు బిందెసేవ, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కార్తీకమాసం సందర్భంగా భక్తులు స్వామి వారికి నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఉరవకొండకు చెందిన వరలక్ష్మి, లక్ష్మీనారాయణ దంపతులు రూ.15వేలు విలువగల గ్యాస్ స్టౌవ్, ఇతర వంట సామగ్రిని వితరణ చేశారు. భక్తులకు కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ పట్టణానికి చెందిన నగరూర్ నీలమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. దాతలను ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావుస్వామి సత్కరించారు. కార్యక్రమంలో అర్చకులు రవిచారి, మధుసూధన్‌చారి, రమేశ్‌చారి, శశాంకదాస్, బాబురావు, చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు

గద్వాల అర్బన్, డిసెంబర్ 2 : రేపటి శాస నసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ రితి రాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసు కోకుండా మూడంచెల భద్ర త నిర్వహిస్తున్నామన్నారు. సభలు, సమావే శాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించ కూడ దని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు. గద్వాల మండలంలోని గోనుపాడు వద్ద జిల్లా అదనపు ఎస్పీ రవి ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అప్రమ త్తంగా ఉండాలని, అవాంచనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు చేపట్టాల ని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సాయుధ దళ డీఎస్పీ ఇమ్మాని యేల్, గద్వాల సీఐ శ్రీనివాస్, ఎస్సైలు ఆనంద్, విక్రమ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### నిబంధనలు ఇలా..

- ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల శాసనసభ ఎన్నికల కౌంటింగ్ జరిగే గోనుపాడు పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో ప్రజలెవ రూ గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు.
- గెలుపొందిన అభ్యర్థులను అర్‌వో అధికారులు ప్రకటించిన తర్వాత ధ్రువీకరణ పత్రం అందుకునేందుకు అభ్యర్థితోపాటు ఇద్దరికి మించి అనుమతి లేదు.
- అభ్యర్థుల విజయానికి సంబంధించి ఎవరు కూడా ర్యాలీ, ఊరేగింపులు చేయరాదు.
- అభ్యర్థుల ప్రకటన అనంతరం ఆయా పార్టీల కార్యకర్తలు, ప్రజలు ఎవరు కూడా ఉద్రేకాలకు లోనై ఇతరుల మీదకు ఘర్షణలు సృష్టించకూడదు. ఇతరులను భయభ్రాంతులకు గురిచేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, ఓడిన అభ్యర్థులను కించపరిచేలా వ్యవహ రించినా, సామజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
- కౌంటింగ్‌కు 350 మంది అధికారులు, పోలీస్ సిబ్బంది నియమించారు.

# పొరపాట్లకు తావివ్వొద్దు

- పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించాలి
- అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ వల్లూరు క్రాంతి



సమావేశానికి హాజరైన అధికారులు





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి

గద్వాల, డిసెంబర్ 2 : ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో పొరపాట్లకు తావివ్వకుండా మైక్రోఅబ్జర్వర్లు, తాసీల్దార్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శనివారం ఐడీవోసీ సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యవహరించాలని చెప్పారు. రిటర్నిం గ్ అధికారుల ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ టీంల వారీగా చేయాల్సి ఉంటుందన్నారు. ఆర్‌వోల వద్ద ఆర్డర్‌కాపీ, ఐడీకార్డు తీసుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ రోజు ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, అనంతరం ఉదయం 8:30గంటలకు ఈవీఎం కౌంటింగ్ ప్రారంభం చేయాలని కలెక్టర్ కౌంటింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రతి రౌండ్ కు రిజల్ట్‌షీట్‌లో ఫలితాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రతి టేబుల్‌కు ముగ్గుర సిబ్బంది ఉంటారన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆన్‌చేసి కంట్రోల్ యూనిట్‌లో నమోదైనా మొత్తం ఓట్ల ఫారం 17–సిలో నమోదైన ఓట్లు సరిచూ సుకోవాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ ప్ర క్రియలో ఎలాంటి అవాంతరాలకు చో టులేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని అధికారుల కు ఆదేశించారు. సమావేశంలో అదనపు కలె క్టర్లు అపూర్వచౌహాన్, శ్రీనివాసులు, ఆర్డీ వో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### కౌంటింగ్‌కు సిబ్బంది నియామకం..

గద్వాల, అలంపూర్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం చివరి ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల పరిశీలకులు వసంత్‌కుమార్, కౌంటింగ్ పరిశీలకురాలు అనురాధ ఆధ్వర్యంలో సిబ్బందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. గద్వాల నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ సూపర్‌వైజర్లు 17 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 17మంది, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ సూపర్‌వైజర్ ఒకరు, కౌంటింగ్ అసిస్టెంట్లు ఇద్దరు, మైక్రోఅబ్జర్వర్లు ఒకరిని నియమించినట్లు చెప్పారు. అలంపూర్ నియోజకవర్గానికి 17మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు,17మంది సహాయ సూపర్‌వైజర్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం ఒకరు, కౌంటింగ్ అసిస్టెంట్లు ఇద్దరు, మైక్రోఅబ్జర్వర్లు ఒకరిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

# బాధితులకు న్యాయం చేయాలి

- నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోవద్దు
- ఎస్పీ రితిరాజ్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్, డిసెంబర్ 2 : నేరస్తులకు శిక్ష పడడంతోనే ప్రజలకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని, ఇందుకు అదనపు పీపీలు, కోర్టు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలిస్ కార్యాలయంలో నందు మొదటి ఏడిజె కోర్టు అదనపు పీపీ త్రిపాఠి, గద్వాల పోక్సో కోర్టు అదనపు పీపీ ఆనంద్ కుమార్, అడిషినల్ సెషన్స్ కోర్ట్ అదనపు పీపీలు యుగేందర్, లక్ష్మణ్, అలాగే కోర్టు అధికారులతో ఆయా కేసుల్లో నేరస్తులకు శిక్షల శాతం పెంచేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా కో–అర్డినేషన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోక్సో, గ్రేవ్ కేసుల్లో ఎక్కువ శాతం శిక్షలు పడకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసు కున్నారు. పోక్సో కేసుల్లో నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడాలని, కేసు నమోదైన మొదటి రోజు నుంచి ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. సాక్షుల ఎంపిక, కేసు విచారణలో పాటించాల్సిన నియమాలు, చా ర్జిషీట్ ఫైల్ తదితర అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు శివకుమార్, రమాదేవి, రషీద్, సిబ్బంది పరమేశ్, నర్సింహులు, సాయిబాబ, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తుల రిమాండ్

ధరూరు, డిసెంబర్ 2 : పోలీసు విధులకు ఆ టంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను రిమాం డ్‌కు తరలించినట్లు ఎస్సై శివానందన్‌గౌడ్ తెలిపారు. మండలంలోని గుడ్డెందొడ్డికి చెందిన మదనపల్లె వెంకటన్న అలియాస్ పల్లె వెం కటన్న, కుమారుడు సురేశ్ నవంబర్ 30వ తేదీన గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులతో దురు సుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కల్గించారు. దీంతో వీరిపై కేసు నమో దు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HOME TUTIONS**

★MOKSHASRI HOME TUTIONS From V to X Class E/M Mathematics & Physics Contact: 8328045613, Mahabubnagar Town.
NT-MBNR

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

**PLOT FOR SALE**

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**KIDNY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**WANTED**

★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం॥. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794